ఎంపీ డీకే అరుణను కలిసిన స్థానిక నేతలు



బోడుప్పల్: పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు బిల్లు పాసైనందుకు బోడుప్పల్ ఎస్‌ఐఎస్ కాలనీవాసులు శనివారం ఎంపీ, జేపీసీమెంబర్ డీకే అరుణను కలిసి అభినందనలు తెలిపారు. చాలా ఏళ్లుగా వక్ఫ్‌బోర్డు బాధితుల సమస్య చిక్కుముడిగా ఉందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ సమస్య పరిష్కారం కోసం బిల్లుకు ఆమోదం తెలిపారన్నారు. ఎస్‌ఐఎస్ కాలనీ అధ్యక్షుడు గణేష్, గౌరవ అధ్యక్షులు కొండా ఐలయ్యయాదవ్, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఉమేష్‌రెడ్డి, సలహాదారులు పెద్ది వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్ తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో బాలికకు తీవ్ర గాయాలు

మల్కాజిగిరి: ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో ఓ బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఈస్ట్ ఆనంద్‌బాగ్ శ్రీకృష్ణ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న దుర్గాప్రసాద్ కుమార్తె హరిశ్రీ(9) బాల్కనీలో ఆడుకుంటుంది. ఈ క్రమంలో బొమ్మ కింద పడిపోవడంతో తీసుకోవడానికి వెళ్లిన సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగెలు తగిలి తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబసభ్యులు, అపార్ట్‌మెంట్‌వాసుల సాయంతో చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

హ్యాండ్ రైటింగ్ పోటీలతో విద్యార్థులకు మేలు

మల్లాపూర్: రైటింగ్ ప్రాక్టీస్ తగ్గుతున్న పరిస్థితుల్లో చేతిరాత పోటీలు విద్యార్థుల్లో ఆసక్తి, స్ఫూర్తిని కలిగిస్తాయని మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి అన్నారు. సౌత్ ఇండియా చేతి రాత నిపుణులు మేహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీలను నాచారం ఇందిరా హైస్కూల్లో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఆర్, మోహన్, సంతోష్‌రెడ్డి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ షహనాజ్ బేగం, స్కూల్ డైరెక్టర్లు అన్వర్, అఫ్సార్ అయేషాబేగం తదితరులున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మల్లాపూర్: నాచారం భవానీనగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నాలాపై రూ.94 లక్షలతో నిర్మిస్తున్న వంతెన పనులను శనివారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని రాకపోకలు కూడా ప్రారంభమవుతాయన్నారు. వంతెనను 10 మీటర్ల విస్తరణతో విశాలంగా నిర్మిస్తున్నామని చెప్పారు. వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, కట్ట బుచ్చిగౌడ్, భాను, వాసు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


రాధా

అల్వాల్: మహిళ అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలో నివసించే వెంపటి సుధాకర్, భార్య రాధా (29) గృహిణి. కాగా ఈనెల 4న రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో తెల్లవారు జామున భర్త లేచి చూసేసరికి భార్య ఇంట్లో కనిపించలేదు. దీంతో ఆచూకీ కోసం పలు చోట్ల వెతికినా లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలి

కుషాయిగూడ: రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. శనివారం జై బాబు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చర్లపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జి గణేష్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సీతారాంరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు చేసుకునేందుకు గడువును ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడిగించిందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో మండల పరిషత్తు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించవచ్చన్నారు. దరఖాస్తు ఫామ్‌లు ప్రజాపాలన కౌంటర్లలో అందుబాటులో ఉన్నాయని కమిషనర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


అల్వాల్‌లో ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర నాయకులు ఆచార్య, జిల్లా నాయకులు


చింతల్ బస్తీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రవణ్


హెచ్‌బీకాలనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి జిల్లా కోర్టులో..


నాచారంలో..

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన చిత్రపటం, విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం


గౌతంనగర్ ఇందిరానెహ్రూనగర్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత


భూదేవినగర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్


చిలుకానగర్‌లో రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్


మౌలాలి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


బీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, స్థానిక నేతలు


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి, సంతోష్‌గుప్తా

పన్ను వసూళ్లలో పీర్జాదిగూడ టాప్

- అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు



మేడిపల్లి: పన్ను వసూళ్లల్లో మంచి పురోగతి సాధించి జిల్లాలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి స్థానం దక్కించుకుంది. ఈ ఏడాది రూ.23.72కోట్లకు రూ.20.90 కోట్లు వసూలయ్యాయి. దీంతో 88 శాతంలో జిల్లాలో మొదటిస్థానం, కార్పొరేషన్లలో మొదటి స్థానం, రాష్ట్రంలో 10వ స్థానాన్ని దక్కించుకుంది. పన్నులు చెల్లించే విషయంలో ప్రజలు, అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. దీనికోసం ప్రత్యేక చర్యలు సైతం తీసుకున్నారు. శనివారం నగరంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ డా.శ్రీదేవి ఐఏఎస్ చేతుల మీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు జ్ఞాపికను అందుకున్నారు. అనంతరం కమిషనర్ నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మట్లాడుతూ.. నగర ప్రజల భాగస్వామ్యంతోనే ఈ ఘనత దక్కిందని తద్వారా ప్రజకు మెరుగైన వసతులను కల్పించడానికి దోహద పడుతుందని మాజీ మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి ఆదర్శంగా నిలిచిన పీర్జాదిగూడ నగర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని..

- కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ సునీతాయాదవ్ ధర్నా
- ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


కార్పొరేటర్ సునీతతో కలిసి ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి: డివిజన్‌లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని మౌలాలి కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ అన్నారు. శనివారం ప్లకార్డులు పట్టుకుని కాలనీవాసులతో కలిసి ఆమె మారుతీనగర్ ప్రధాన రహదారి వద్ద ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న ఎమెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మారుతీనగర్ ప్రధాన, జేబీఆర్ స్కూల్, సంతోష్‌మానగర్, డీపీవీ స్కూల్, ఎంజే కాలనీ ప్రధాన, ద్వారకమయికాలనీ ప్రధాన రోడ్లన్నీ గుంతలు పడి అధ్వానంగా మారాయన్నారు.

పన్నులు చెల్లిస్తున్నా.. పనుల్లో నిర్లక్ష్యం..

గుంతల మయమైన రోడ్ల కారణంగా పాదచారులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూడేళ్లుగా ఆయా రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని అధికారులను కోరుతున్నా నిర్లక్ష్యంగా వ్యవమరిస్తున్నారని విమర్శించారు. పన్నులు చెల్లిస్తున్నా రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన రోడ్లను పట్టించుకోవడం లేదు..

కొంతమేర మెరుగ్గా ఉన్న కాలనీల్లోని రోడ్లకు నిధులు కేటాయిస్తూ, అక్కడి రోడ్లను తవ్వి, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని కార్పొరేటర్ ఆరోపించారు. నడిచేందుకు సైతం వీలు లేకుండా రోడ్లు తయారై.. తరుచూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. సంబంధిత అధికారులు రోడ్ల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలి...

మౌలాలిలో రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బీజేపీ కార్పొరేటర్ చేస్తున్న ధర్నాలో పాల్గొనడం, ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్యే నిరసన చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. వివిధ కాలనీల ప్రతినిధులు అంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, లోకనాథ్, మల్లికార్జునరావు, సుధాకర్, ప్రసాద్, చౌదరి, డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్‌యాదవ్, పూలపల్లి భరత్‌భూషణ్‌యాదవ్, వెంకటేష్, లింగారావు, వంశీరెడ్డి, పృథ్వీ అఖిల్, నటరాజ్, అభిషేక్, రేఖారమణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

సామాజిక భవనాలను సద్వినియోగం చేసుకోవాలి


శ్రీనగర్‌కాలనీలో సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

రామంతాపూర్ : బస్తీలు, కాలనీలల్లో ఉన్న సామాజిక భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా సంక్షేమ సంఘాలు పర్యవేక్షించి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం మొదటి అంతస్తు భవనాన్ని ఆయన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని సామాజిక భవనాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు శంకర్, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ వంశీ, సీనియర్ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, జలీల్‌పాషా, మధు, రఘు తదితరులున్నారు.

వక్ఫ్ భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు రవియాదవ్, మహేష్

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న వక్ఫ్ భూములకు శాశ్వత పరిష్కారం చూపుతామని బోడుప్పల్ బీజేపీ వెస్ట్ జోన్ అధ్యక్షుడు తలారి రవియాదవ్, ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు ఏర్పుల మహేష్ అన్నారు. శనివారం బోడుప్పల్ ఆర్‌ఎస్‌ఎస్ కాలనీలో వారు మాట్లాడుతూ.. అందరికి న్యాయం జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చట్టాలు తీసుకొస్తున్నారన్నారు. బోడుప్పల్‌లో బీజేపీ చేసిన పోరాటాలు, దీక్షల ఫలితంగా ఇక్కడి భూములకు పరిష్కారం చూపుతున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలు వక్ఫ్ భూముల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షుడు సామల పవన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు రాసాల నర్సింగ్‌రావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి జనిగె వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఏనుగు లక్ష్మయ్య, తుప్పత్ ఆనంద్, శరత్‌చంద్రారెడ్డి తదితరులున్నారు.

ఆయిల్ ట్యాంకర్‌లో పెట్రోల్ దొంగతనం..

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- బీపీసీఎల్ ట్యాంకర్ సీజ్, 30 లీటర్ల పెట్రోల్ స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న పెట్రోల్ క్యాన్లు

మేడిపల్లి: చెంగిచెర్లలో నిలిపి ఉన్న బీపీసీఎల్ పెట్రోల్ ట్యాంకర్ నుంచి గుట్టుచప్పుడు కాకుండా పెట్రోల్ దొంగిలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచెర్ల ప్రాంతంమై విల్లాస్ సమీపంలో పెట్రోలింగ్‌చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించడంతో బీపీసీఎల్ ఆయిల్ ట్యాంకర్ వద్ద తనిఖీలు చేశారు. ట్యాంకర్ నుంచి పెట్రోల్ దొంగిలిస్తున్న మల్లాపూర్‌కు చెందిన వెంకటయ్య, రాఘవేందర్, చెంగిచెర్లకు చెందిన శేఖర్‌రెడ్డిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారివద్ద 2 క్యాన్లలో సుమారు 30 లీటర్ల పెట్రోల్, బీపీసీఎల్ ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న పెట్రోల్‌ను బీపీసీఎల్‌కు అప్పగించారు. ఆయిల్ ట్యాంకర్ల నుంచి దొంగతనంగా పెట్రోల్ తీసి అక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


హేమంత్ (ఫైల్)

ఉప్పల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా నెలికల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి కుమారుడు వజ హేమంత్ (21) డిగ్రీ పూర్తైంది. ఉద్యోగానికి ప్రయత్నిస్తూ.. రామంతాపూర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం తన స్నేహితుడు ధీరజ్‌తో కలిసి ఉప్పల్ నుంచి రామంతాపూర్‌కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా బజాజ్ బైక్ షోరూం వద్దకు రాగానే రోడ్డు మధ్యలో ఉన్న గుంతలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడటంతో తీవ్రంగా గాయపడిన హేమంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న ధీరజ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు


సాంస్కృతిక ప్రదర్శనతో చిన్నారులు


టెంపుల్ అల్వాల్ సీతారామ ఆలయ ప్రాంగణంలో..

అల్వాల్: సీతారామ వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా టెంపుల్ అల్వాల్ సీతారామ మందిర ప్రాంగణంలో శనివారం శ్రీరామ గాయత్రి హవనం, ప్రసన్నాంజనేయస్వామి అభిషేకంతో పాటు సాయంత్రం భరతనాట్య ప్రదర్శన, హరికథ కార్యక్రమాలు నిర్వహించారు. కళాక్షేత్ర నృత్యశాల సుబ్బలక్ష్మి శిష్య బృందంచే నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

ఉప్పల్ మినీ శిల్పారామంలో..

ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య గురువు ప్రశాంత్ కందుల శిష్యబృందంచే నిర్వహించిన పలు స్కాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జతిస్వరం, భామాకలాపం, నవరస నటరాజ స్తోత్రం, ముద్దుకారే యశోద తదితర అంశాలను డా.అర్చన, హిమబిందు, అద్వైత, అభిజ్ఞ, గమన, అన్విత, వర్షిణి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.